# బైబిలుకు అపకీర్తి తెచ్చుటకు జరుగుచున్న యుద్ధము- కార్యక్రమము 3.

నేటి ద జాన్ ఆంకర్ బర్గ్ షో లో. బైబిలు ఎంత కచ్చితమైనది? మనకు అందుబాటులోనున్న నూతన నిబంధన భిన్న వ్రాత ప్రతులలో 400,000 వ్యత్యాసములున్నవనుట ఎంతవరకు సత్యము? బైబిలు రచయితలు చెప్పాలని ఉద్దేశించినది నిజముగా మనకు తెలుసా? నేటి ద జాన్ ఆంకర్ బర్గ్ షో కార్యక్రమములో మీరు తెలుసుకొనై యున్నారు.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. నేటి మా కార్యక్రమానికి స్వాగతం. ఈ కార్యక్రమములో మొదటిగా బార్ట్ ఎహెర్మన్ యొక్క పుస్తకమైన "మిస్ కోటింగ్ జీసుస్" లోని సత్యాలను చూచారు. ఆ పుస్తకంలో మన దగ్గర మొదట వ్రాయబడిన ప్రతులు లేనప్పుడు, అపొస్తలులు స్వయముగా వ్రాసిన ప్రతులు లేనప్పుడు, వాటిని చూచి వ్రాసిన, వాటిని చూచి వ్రాసిన ఇలా ఒక తరము నుండి మరొక తరము వరకు వ్రాయబడిన ప్రతులు లేనప్పుడు, మరియు 400,000 పాఠ్య వ్యత్యాసములు ఉన్నప్పుడు, ప్రపంచములో అపొస్తలుల నిజముగా యేసు గురించి వ్రాసారని ఎలాగున మీరు చెప్పగలరు అని అతడు వ్రాసాడు. చారిత్రక యేసును గురించిన అవగాహనలో దీని ప్రభావము ఉండదా, మరియు ఇది మత సిద్ధాంతములపై తరతరములు నిలిచిపోయే ప్రభావమును చూపదా?

నేడు దానిని మనకు వివరించించుటకు నేటి ప్రపంచములో చారిత్రక యేసును గురించిన గొప్ప పరిజ్ఞానముగల డా. డారెల్ బోక్ మనమధ్యనున్నారు. మరియు అతని ప్రక్కగా ప్రపంచములో ప్రముఖ పాఠ్య విమర్శకుడైన డా. డానియెల్ బి. వాల్లస్ ఉన్నారు. ఈయన ప్రపంచమంతటనుండి సేకరించిన వ్రాత ప్రతులను ఫోటోలు తీసి డిజిటలు తరహాలోనికి మార్చుటలోను మరియు కనుగొన బడిన నూతన నిబంధన సమాచారములుగా చూచి వ్రాయబడిన ప్రతులతో పాటుగా ఒక చోట కూర్చుటకు పనిచేస్తున్న నూతన నిబంధన వ్రాత ప్రతుల అధ్యయన శాలకు డైరెక్టరుగా ఉన్నారు. NET బైబిలులో నూతన నిబంధనకు అనుభవజ్ఞుడైన సంపాదకుడు. ఆయన "గ్రీక్ గ్రామర్ బియోండ్ ద బేసిక్స్: ఎన్ ఎక్సడిటికల్ సిన్టాక్స్ ఆఫ్ ద న్యూ టెస్టమెంట్" అనే పుస్తకాన్ని వ్రాసారు.

డాన్, బార్ట్ ఎహెర్మన్ పుస్తకమునుండి ఒక మాటను చెబుతాను. ఆయన ఇలా వ్రాస్తున్నాడు, "పాఠ్య విమర్శకుడైన (బార్ట్ ఎహెర్మన్), నూతన నిబంధన వ్రాత ప్రతుల ఆచారమును నేనెంత ఎక్కువగా చదివితే అంత ఎక్కువగా

సంవత్సరములు గడిచిన కొలది మొదట వ్రాయబడిన విషయములు పూర్తిగా మార్చివేయబడినట్లుగా అనిపిస్తున్నవని అంటున్నాడు". అయితే? అది సమస్య అని మీరు నమ్మడము లేదు? ఎందుకో చెప్పండి.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, 2005 లో నాల్గవసారి ముద్రించబడిన "ద టెక్స్ట్ ఆఫ్ ద న్యూ టెస్టమెంట్" అనే పుస్తకమును తన గురుపైన డా. బ్రూస్ మెట్జర్ తో కలిసి ఎహెర్మన్ వ్రాసిన మాటను నేను ఉపయోగించుకుంటాను. వారిరువురునూ అలగ్జాండ్రియను లేఖకులు వ్రాసిన ప్రతులు ఉన్న వ్రాత ప్రతులన్నియు పురాతనమైనవని మరియు ప్రాముఖ్యమైనవని ఇవి చాలా స్వచ్ఛమైనవిగా తరువాతి తరములకు అందచేయబడినవని చెబుతున్నారు. వీటిని పరిశీలించినప్పుడు అధిక పాఠ్య విమర్శకులు అసలైన ప్రతులను పరిశీలించ దలిచినప్పుడు వీటిపైనే ఎక్కువగా ఆధారపడతారని ఇవి ఒకదానికొకటి చాలా దగ్గరగా ఉంటాయని గ్రహించవచ్చు. ఎహెర్మన్ గారు పాడైపోయిన వ్రాత ప్రతులను గురించి లేక చాలా వరకు సరిగా లేని ప్రతులను గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన వ్రాత ప్రతులను గురించే మాట్లాడుతున్నాడు, కాని అసలైన ప్రతులను పరిశీలించడానికి ఎక్కువగా పాఠ్య విమర్శకులు ఆధారపడుతున్న వాటిని గురించి చెప్పడము లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** గతవారములో మీరు చెప్పినవాటిని కొద్దిగా గుర్తుచేయండి. పురాతన చరిత్రతో పోల్చినప్పుడు అత్యధికముగా ప్రతులు అందుబాటులో ఉన్న నూతన నిబంధన రచనలతో ప్రారంబిద్దాము.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, గ్రీకు రోమను పురాణములు లేక రచనలకు ఎన్నో రేట్లు ఎక్కువగా నూతన నిబంధనకు చెందిన వ్రాతలు అందుబాటులో కలవు. నీవొక సాధారణ శాస్త్రీయ రచనకారుడిని తీసుకుని అతడు వ్రాసిన పుస్తకములన్నిటినీ ఒక దొంతరగా పేర్చితే...

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** హోమర్, అరిస్టాటిలు, కటులుస్, హెరోడోటస్....

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, వీరందరిని సామాన్యులని నేననను! కాని మీరు హోమర్ గారిని గురించిన విషయాలను గమనిస్తే నూతన నిబంధన తరువాత రెండవ స్థానములో ఎక్కువ రచనల ప్రతులు కలవు. కాని మీరు సామాన్యులైనవారిని తీసుకుంటే వారి వ్రాత ప్రతులుకు సంబంధించిన దాదాపు 20 చూచి వ్రాయబడిన ప్రతులు అందుబాటులో ఉన్నవి. వాటన్నిటినీ ఒకచోట చేర్చితే అవి నాలుగు అడుగుల ఎత్తు వరకు ఉంటాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సమయాన్ని తీసుకుంటే, అవి వ్రాయబడిన సమయము నుండి వాటిలో అధిక శాతము వెలితీయబడిన సమయము వరకు మధ్యనున్న కాలమును గమనిస్తే, అదెంత కాలము?

**డా. దానియేలు బి వల్లాస్:** సాధారణముగా వాటిలో ఒక్క ప్రతి కూడా లభించనటువంటి కాలము దాదాపు 500 నుండి 1000 సంవత్సరములు. నూతన నిబంధన వ్రాయుట పూర్తిచేయబడిన తరువాత 400 సంవత్సరముల

కాలమును గమనిస్తే మనకు 60 - 70 ప్రతులున్నవని చెబుతున్నాము. అంటే మనమీ కాలమునకు చేరుకునేప్పటికే దాదాపుగా డజనుల కొలది ప్రతులు ఏర్పడినవని నా ఉద్దేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అపోస్తలులు వ్రాయుట ముగించిన 50 -100 సంవత్సరముల తరువాత ఎన్ని ప్రతులు ఏర్పడినవి?

**డా. దానియేలు బి వల్లాస్:** మన దగ్గర దాదాపు 10 నుండి 15 వరకు నూతన నిబంధన ప్రతులు ఉన్నవి.....

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇప్పటికినీ మీ చేతులలో ఆ ప్రతులు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** ఇప్పటికినీ ఆ ప్రతులు ఉన్నవా, అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. కనుక మీదగ్గర అవసరమునకు మించిన ప్రతులు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, సాధ్యమైతే నేను పోల్చగలనేమో చూస్తాను. నా ఉద్దేశము, శాస్త్రీయ రచయితలు వ్రాసిన రచనలు నాలుగు అడుగుల ఎత్తు వరకు పేర్చదగినంతగా ఉన్నవంటున్నాను. తరువాత నూతన నిబంధన రచనలన్నిటినీ ఒకచోట చేర్చితే, గ్రీకు వ్రాత ప్రతులు మరియు తర్జుమా లన్నింటినీ కలిపి మేము చెబుతున్నాము, సంఘ ఫాదరులు వ్రాసిన మిలియనుకు మించిన మాటలు ఎన్ని విధాలుగా విభజించాలో నాకు తెలియటం లేదు, వీటన్నిటినీ చేర్చితే అది ఒక మైలు కంటే ఎత్తుగా పేర్చబడుతాయి! నూతన నిబంధన అధ్యయనాలకు అవమాన కరమైన ఐశ్వర్యమనుటలో ఏవిధమైన సందేహము లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** పాఠ్య విమర్శకులు చెబుతున్నదంతయూ ఇలా మైలు ఎత్తులో పేర్చబడినవే. ఇక్కడ జరుగుతున్న దేమంటే అందుబాటులో నున్న 29,000 ప్రతులను తీసుకుని వాటిలో వ్రాయబడిన ప్రతి అక్షరము తరువాత అక్షరము పదము తరువాత పదమును ఈలాగున ఒక వ్రాత ప్రతి తరువాత మరొక వ్రాత ప్రతి పరీక్షించడమే పాఠ్య మిమర్శలో చేయు ప్రక్రియ. మంచిది, ఇప్పుడు మీరు అంగీకరించినట్లుగా వ్రాత ప్రతుల వ్యత్యాసముల విషయానికి వస్తే దాదాపు 400,000 వ్రాత ప్రతుల వ్యత్యాసములు ఉన్నట్లుగా ఎహెర్మన్ చెబుతున్నారు.

**డా. దానియేలు బి వల్లాస్:** ఆ సంఖ్యతో నేనేకీభవిస్తాను, అవును. తెలిసినంత వరకు ఇదే మంచి సంఖ్య.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. కాని నూతన నిబంధనలో 138,000 వచనాలే ఉన్నవని అంటున్నాడతను, అంటే ప్రతి నూతన నిబంధన ప్రతిలో ఒకొక్క వచనానినికి మూడు వ్యత్యాసములు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, నూతన నిబంధనలో 138,000 పదములు, అవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. సరే, ఇప్పుడు దానిని మనము గత వారము చేసినట్లుగానే నాలుగు భాగములుగా విడగొడదాము. వ్రాత ప్రతులలో నున్న 400,000 వ్యత్యాసములను 100 శాతముగా తీసుకుంటే, ప్రపంచములో దీనిని మనమెలా వివరించాలి మరియు యేసువైపు చూచుటలోను మరియు క్రైస్తవ సిద్ధాంతములలోను మన ఆలోచనను ఇది నిజముగా వ్యతిరేకించగలుగుతుందా? వాటిని మీరు పరిగణనలోనికి తీసుకుంటున్నప్పుడు ఆ వ్యత్యాసములు ఏమిటో చర్చిద్దాము.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది. ఎహెర్మన్ 300,000 నుండి 400,000 మధ్య నున్నట్లుగా చెబుతున్న విషయములను ఆలోచిస్తే, ఒక సందర్భములో మిలియానులో సగమంత అంటున్నాడు, అంటే అర్థమేమిటో మనకు తెలియదు, అతను మాత్రము సంఖ్యలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాడు. కాని ఆ వ్యత్యాసముల సంఖ్యను ఆలోచిస్తే మాత్రమే ఒక నూతన కధ చిత్రీకరించబడినట్లుగా అనిపిస్తుంది. డల్లాస్ సెమినరీలో నా విద్యార్థులు ఇప్పుడు ఈ పాఠ్య విమర్శలపైనే తరగతిని తీసుకుంటున్నారు. వారు పురాతన వ్రాత ప్రతుల సేకరణగా పిలుస్తున్నవాటిని చేస్తున్నారు. వారు ప్రతి అక్షరమును తిరిగి వ్రాయవలసి ఉంటుంది. అనేక సందర్భములలో వారీపని చేయడములో విసిగిపోతుంటారు ఎందుకంటే వారు గమనిస్తున్న వ్యత్యాసములన్ని అక్షర దోషములలోని వ్యత్యాసములే. వారు చాలా చాలా అరుదుగా అర్థమును మార్చగల వ్యత్యాసమును కనుగున్నారు. చాలా సమయము తరువాత అది కనిపిస్తుంటుంది. కనుక ఎంత స్వల్ప తేడాలున్నవో చూచినప్పుడు వారికి విసుగుదల వస్తున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఒక పాఠ్య విమర్శకుడిగా మీరీ మైలు ఎత్తులో పేర్చబడిన వ్రాత ప్రతులను గమనిస్తూ వీటిలోని 75 శాతం వ్యత్యాసాలు కేవలము అక్షర దోషములే అని చెబుతున్నారు,...

.... వ్యర్థమైన వ్యత్యాసములు. 75 శాతం ప్రక్కకు నెట్టివేస్తావు. అది ఉపయోగపడేవే కాదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఉపయోగము లేనటువంటి విషయాలు.

**డా. దానియేలు బి వల్లాస్:** వివిధ వ్రాత ప్రతులలో వ్రాయబడిన విధానమును బట్టి యోహాను అను పేరు చివరను కొన్ని సందర్భములలో ఒక N లేక రెండు N లు వ్రాయబడినవి, ఇది కూడా వ్యత్యాసమే. ఇక అత్యధిక వర్గమునకు చెందిన విషయాలు అనుకూలము కానటువంటి అర్థవంతమైన వ్యత్యాసములు, మరియు పదముల కూర్పులోని తేడాలు మరియు పర్యాయపదముల వ్యత్యాసములు. ఇవి దాదాపుగా 20-25 శాతం ఉన్నవి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మరలా "యేసు యోహానును ప్రేమిస్తున్నాడు" అనే మాటను తిరిగి గమనించండి. ఎన్ని రీతులుగా మీరు దానిని చెప్పగలరు?

**డా. దానియేలు బి వల్లాస్:** గ్రీకులో మీరు దానిని 18 విధములుగా చెప్పగలుగుతారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** 18 విధానములలో దానిని మీరు వ్రాయగలరు.

**డా. దానియేలు బి వల్లాస్:** భిన్నమైన రీతులలో వ్రాయగలరు, అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మాట అర్ధములో మార్పు లేకున్ననూ ప్రతి సారి ఆ మాట భిన్నముగా చూపించబడుతుంది...

**డా. దానియేలు బి వల్లాస్:** అర్ధము మాత్రము ఒక్కటే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ... అది వ్యత్యాసమంటే.

**డా. దానియేలు బి వల్లాస్:** వ్యత్యాసముగానే లెక్కించబడుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** వీటితో చేర్చబడులాగున సంఘ ఫాదరులు వ్రాసిన మిలియనుకు పైబడిన మాటలుకూడా ఉన్నవి. గమనిస్తే, వారు వచనమును అర్ధము మార్చకుండా భిన్నముగా ఉపయోగించినా అది కూడా వ్యత్యాసముగానే పరిగణించ బడినది.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు ఇక్కడ లెక్కించుటకు అసంఖ్యాకమైన వ్యత్యాసములు కనిపిస్తున్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** నూతన నిబంధనలో ఒక మిలియను లేక పది మిలియనుల వరకు వ్యత్యాసములను లెక్కించవలసి యుంటుంది. మనము వీటితో పోల్చినప్పుడు 300,000 - 400,000 వ్యత్యాసములనుట చాలా చిన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అత్యద్భుతము

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది. శతాబ్దములుగా వాక్యము చెదరక యుండుటను గమనిస్తే అమోఘమనిపిస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. ఈ విషయాలని ఇలానే కొనసాగనివ్వండి. మీ దగ్గర 75 శాతం ఉంది, మరియు వాటి తరువాత మీదగ్గర...

**డా. దానియేలు బి వల్లాస్:** దాదాపుగా 25 శాతం వ్యత్యాసాలు పదముల కూర్పుకు లేక పర్యాయ పదములకు, మరియు అనుకూలము కానటువంటి అర్ధవంతమైన వ్యత్యాసములకు చెందినవి. అనగా, అవి మొదటి ప్రతులకు

చెందినవి కాదు. ఇది మనలను చివరి వర్గము దగ్గరకు నడిపిస్తుంది, అదే అర్ధవంతమైన అనుకూలమైన వ్యత్యాసములు, దీనిని గురించే  నిజముగా ఎహెర్మన్  మాట్లాడుతున్నాడు. అనగా, ఇవి వచన అర్ధముపై ప్రభావము చూపగలిగినవి మరియు మొదటి ప్రతులలో తేడాలుగా చూపగలిగినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అయితే ఇవి 1 శాతం కంటే తక్కువే ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** 1 శాతం కంటే తక్కువ. సరిగా ఆలోచిస్తే అతి తక్కువ వర్గము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, వీటిలో యేదైననూ క్రైస్తవ సిద్ధాంతముపైన లేక యేసు చరిత్ర పైన ప్రభావమును చూపుతుందా?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, ఇక్కడ గమనించ వలసిన విషయమేమంటే ఎహెర్మన్ దీనిని ముఖ్యమైనదిగా చూపడానికి ప్రయత్నింస్తున్నాడు. కాని ఈ అనుకూలమైన వ్యత్యాసము వలన యే ముఖ్యమైన సిద్ధాంతము కూడా ప్రభావితము చేయబడలేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ప్రజలకిది తెలియదు కాని,  పాఠ్య విమర్శకులకు చెందిన నియమము 1707 సంవత్సరమునకే రూపించబడినదనేది వినడానికి నాకెంతో ఆసక్తిగా అనిపించింది... ?

**డా. దానియేలు బి వల్లాస్:** 1707 లో జాన్ మిల్ అనే వ్యక్తి "మీ గ్రీకు నూతన నిబంధనలో అనేక వ్యత్యాసములున్నవి, మరియు ఏది నిజమైన ప్రతులో మాకు తెలియదు" అని చెప్పే విమర్శకులు ఉన్నారు కనుక ఆయన గ్రీకు నూతన నిబంధన అంతటిని కలిపి ఉంచాడు. కనుక దీనికి కలిపి యుంచుటకు ఎంతో సమయమును వెచ్చించాడు. ఆయన చనిపోడానికి ఒక వారము ముందు 30,000 తప్పిదములున్నట్లుగా తెలిపిన పుస్తకము ముద్రించబడినది. 1707 లోనే ఒక్కవ్యక్తే స్వయముగా ఇన్ని తప్పిదములను కనుగున్నాడు. అతని తర్వాత జోహాన్ అల్బ్రెక్ట్ బెంజెల్ వచ్చి మిల్స్ యొక్క రచనలను చూచి వ్యత్యాసముల సనాతనత్వముపైన నిర్వచనమును చెప్పాడు. బెంజెల్ కూడా 1700 సంవత్సరములలోనే జీవించాడు. ఆయన "ఈ వ్యత్యాసముల వలన ఏవిధమైన సిద్ధాంతము కూడా ప్రభావితము చేయబడలేదు" అన్నాడు. బెంజెల్ ఈమాట చెప్పిన సమయము నుండి, ఇదే విషయ ఆధారముగా పనిచేస్తున్న సమూహమునకు వెలుపల ఉన్నవారిని మినహాయిస్తే మిగిలిన వారందరూ బెంజెల్ మాటనే పాఠ్య వ్యత్యాసములపై నిర్ధారణ సూత్రముగా పాటిస్తున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇది దాదాపు 20 సంవత్సరములకు పైబడిన కాలము.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీ  యందరికీ ఈ విషయములు తెలుసు అనుకుంటాను.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది.

**డా. డారెల్ బోక్:** అవును. ఒక ప్రత్యేక వచనము ప్రత్యేక బోధనను తెలియ చేస్తున్నదా లేదా అనేవి మాత్రమే ప్రభావితము చేయబడుతుంది. అనుకూలత కలిగిన ఈ వ్యత్యాసము గల వచనములలోనే ఇది ఎక్కువగా కలుగుతుంది. ఒక వచనభాగములో నున్న వ్యత్యాసము దాని అర్థమును మార్చినప్పుడు మాత్రమే అర్థవంతమైన వ్యత్యాసముగా పరిగణించబడుతుంది. కాని వచన భాగములన్నిటినీ ఒక చోటికి చేర్చినప్పుడు క్రైస్తవ బోధనలలో ముఖ్యమైన అంశమును కోల్పోయామని చెప్పడానికి భిన్నమైన విషయమిది. ఎందుకంటే ఈ వచన భాగములో లేకుంటే దానిని మనము పాఠ్య సమస్య లేని లేక పాఠ్య వ్యత్యాసము లేని మరొక వచన భాగములో కనుగొన వచ్చును.

**డా. దానియేలు బి వల్లాస్:** నాకు సాధ్యమైతే దానికొక ఉదాహరణ చెప్పనివ్వండి. 1 తిమోతి 3:16 లో అధునాతన తర్జుమాలన్నిటిలోను "ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను." అని యేసును గురించి వ్రాయబడింది. ఇప్పుడు కింగ్ జేమ్స్ బైబిలు తర్జుమాను చూస్తే "దేవుడే సశరీరుడుగా లేక శరీరధారిగా ప్రత్యేక్షమాయెనని వ్రాయబడింది". గ్రీకు భాషలో ఆయన మరియు దేవుడు అను ప్రదముల మధ్య గల వ్యత్యాసము అక్షరము మధ్యలోని చిన్న గీత దానిని విడదీసి వ్రాస్తే OC అని వ్రాయబడుతుంది దానికి పైగా అడ్డముగా గీత ఉంటుంది, దేవుడు అను అర్థమిచ్చే పదమును విడదీసి వ్రాస్తే అది కూడా OC అనే అక్షరాలే కాని O అక్షరము మధ్యలో తేటాగా మార్చుటకు గీత ఉంటుంది. కనుక ఈ రెంటి మధ్య తేడా ఒక చిన్న గీత ఇది చాలా చిన్న వ్యత్యాసము. కాని లేఖకులు ఎలాగున ఒక దానికి బదులుగా మరొకటి వ్రాసి తప్పు చేయగలరో తెలుసుకుంటారు. అదే సమయములో పౌలు మొదట దేవుడు సశరీరుడుగా ప్రత్యేక్షమాయెనని వ్రాస్తే అది తరువాత లేఖకుల చేత 'ఆయన' అన్నట్లుగా మార్చబడితే ఇది క్రీస్తు దైవత్వమును ఏమైనా తగ్గించగలదా అని మీరడగవచ్చు? మార్చలేదు. క్రీస్తు దైవత్వము ఒక్క వచనముపైన ఆధారపడదు. "ఆయన సశారీరుడుగా ప్రత్యేక్షమాయెను" అనేదే అసలైనదని నా ఉద్దేశము. డారెల్ గారుకూడా దీనిసే నమ్ముతున్నారనుకుంటాను. అయితే ఇక్కడ సత్యమేమంటే మేము ముందు కార్యక్రమములలో చెప్పినట్లుగా క్రీస్తు దైవత్వము నూతన నిబంధన యంతటిలోనూ కనిపిస్తున్నది. ఈ వచనముపై మాత్రమే ఆధారపడి లేదు. మనమిక్కడ సిద్ధాంతమును గురించి మాట్లాడుట లేదు కాని ఒక సిద్ధాంతముకు ఎన్ని వచనములు రుజువుగా ఉండునో చెబుతున్నాము. 27 వచనములకుగాను 28 వచనములుండుట పెద్ద తేడాను కలిగించదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, చివరికి మేము గొప్ప విషయాన్ని దాచి యుంచాము, సరే. నేడు ఎక్కువగా అమ్ముడగుతున్న బార్ట్ ఎహెర్మన్ పుస్తకమైన "మిస్ కోటింగ్ జీసస్" లోని బాగమేమంటే నేడు మన క్రైస్తవులు అన్ని చోట్లకు తీసుకు వెళుతున్న నూతన నిబంధనలో వచనములలో కొన్ని మొదటి ప్రతులలో లేసే లేవు.

మానమొక విరామం తీసుకుందాము తిరిగి వచ్చిన తరువాత నేను వాటి పేరులు చెప్పనున్నాను మరియు వాటిలో కొన్నింటిని వివరించనున్నాను. వ్యభిచారంలో పెట్టబడిన స్త్రీ సన్నివేశము పాఠ్యభాగమునకు చెందినది కాదు మరియు వ్రాయబడకూడని విషయము. మార్కు సువార్తలోని చివరి 12 వచనములు వాటిని తీసివేయండి ఇవి అక్కడ వ్రాయబడ కూడనివి. త్రిత్వమును వివరించుచున్న 1 యోహాను 5:7 ఇది కూడా బైబిలులో ఉండకూడదు. కుష్ఠిరోగిన స్వస్థ పరిచినప్పుడు యేసు కోపగించుకొనుట. ఇది మార్కు సువార్తనంతటిని ప్రభావితము చేయగలిగిన మార్పు, అవునా? యేసు సిలువలో భయముతో అరుచుట హెబ్రీయులకు 2:9, కొట్టబడుట హెబ్రీయులకు 5:7. మంచిది, ఇలాంటి ఉదాహరణలు లభిస్తున్నప్పుడు బైబిలును మీరెలా నమ్మగలరు అంటున్నాడు, నిజామా? మేము తిరిగి వచ్చిన తరువాత వాటికి జవాబును తెలుసుకుందాము. ఇప్పుడు మేమొక విరామం తీసుకుంటాము. చూస్తూనే ఉండండి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** పునః స్వాగతము. మనము డా. డారెల్ బోక్ మరియు డా. దానియేలు బి, వాల్లస్ తో మాట్లాడుతున్నాము. మరియు మనము నేటి మన సమాజములో లేవనెత్తబడుతున్న ముఖ్యమైన ప్రశ్నను చర్చిస్తున్నాము, అదేమంటే, నూతన నిబంధనలో ఉన్న మాటలన్నిటినీ నమ్మవచ్చునా? పుస్తకములను మరియు సిద్ధాంతములను మరియు అక్కడ మనము కనుగుంటున్న గమనిస్తున్న చారిత్రక యేసును నమ్మవచ్చునా లేక అవి ఉద్దేశ పూర్వకంగానే లేఖకుల ద్వారా తరములు మారుతున్నకొలది మార్చబడినవా. పాఠ్య విమర్శకుడును మరియు ప్రపంచములో ఎక్కువగా అమ్ముడగుతున్న పుస్తకమైన "మిస్ కోటింగ్ జీసస్" అనే పుస్తక రచయితైన బార్ట్ ఎహెర్మన్ మార్కు సువార్తలోని చివరి 12 వచనములను ఉదాహరణగా వాడుకుంటున్నాడు. అతను చెబుతున్నది కొద్దిగా షాక్ పద్ధతి వంటిది, "చూడండి మీరు మార్కు సువార్తలోని చివరి పెన్నెండు వచనములను విస్మరిస్తున్నారా? మరియు ఇది అనేక విషయాలను ప్రభావితము చేయగలదు. మీకెందుకు నమ్మకం కలిగించలేక పోయింది.

**డా. దానియేలు బి వల్లాస్:** ఆ 12 వచనములు అధికారికమైనవి కాకపోవచ్చునని గత 125 సంవత్సరములలో తెలియచేయబడినది. నాకు తెలిసినంత వరకు ఏ సువార్త పాఠశాల కాని లేక సంఘముకాని ఆ 12 వచనములు అనగా మార్కు 16:9-20 వచనములు తప్పక బైబిలులో ఉంచబడాలని సిద్ధాంత పరముగా నిర్ణయించింది లేదు. ఇది ముఖ్యమైన విషయము. అయితే నిజమేమంటే, ఆ వాక్య భాగము ప్రాధమిక సిద్ధాంతములపై ఏమైనా ప్రభావమును చూపించగలిగినదా....

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజముగా, కింగ్ జేమ్స్ తర్జుమాను మినహాయిస్తే అందుబాటులోనున్న మిగిలిన ప్రతి బైబిలులోను క్రింద ఇవి మూల పాఠ్యములలో భాగము కాదు అని వ్రాయబడి యుంటుంది.

**డా. డారెల్ బోక్:** అవును అధునాతన తర్జుమాలన్నిటిలోను, కింగ్ జేమ్స్ మరియు నూతన కింగ్ జేమ్స్ మినహాయించి అన్నిటిలోను "ప్రారంభ అధికారిక రచనలలో వ్రాయబడి లేదు" అని స్పష్టముగా వ్రాయబడి యుంటుంది, ఏది నిజమైనది.

**డా. దానియేలు బి వల్లాస్:** NET బైబిలు దీనిని గురించి లోతైన వివరణ ఇస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నీవు దానితో ఏకీభవిస్తావా? నిజమేమంటే, మీరు దానిని తీసివేస్తే, దేనినైనా కోల్పోతున్నారా?

**డా. డారెల్ బోక్:** కచ్చితంగా. మీరు దానిని జాగ్రత్తగా గమనిస్తే అది మిగిలిన సువార్తలలోని చివరి మాటలను కలిపి వ్రాసినట్లుగా అనిపిస్తుంది, మరియు దాదాపుగా, అందులోని విషయాలలో ఎక్కడినుండో వచ్చిన నూతన విషయాలేమీ లేవు. కనుక మార్కు సువార్తను చదివే వాడు ముగింపులోనివి నిజముగా జరిగినట్లుగా అనుకోవాలని వ్రాయబడి నవనుకుంటున్నాను ఈ విధమైన ముగింపు, పునరుత్థానమును గురించి మీరేమనుకుంటున్నారని చదువరిని ఆక్షేపిస్తునట్లుగా అనిపిస్తుంది. వారు వెళ్లి, "ఓహ్, ఇది అర్థము చేసుకొనుట కష్టము అనుకుంటారు". కనుక వారు దీనిని ప్రత్యేక్షతగా, మరియు గొప్ప ఆజ్ఞగా మొదలైనదిగా మరియు మిగిలిన సువార్తలవలె మార్కు సువార్తను కూడా భావించుకుంటారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** త్వరగా, మార్కుకు పునరుత్థానమును గురించిన విషయాలు తెలియదు అని చెప్పే వారికి మీ సమాధానమేమిటి?

**డా. డారెల్ బోక్:** అతనికి పునరుత్థానము తెలియకుంటే దేవుని కుమారుడు అనే విషయమును అతడు వ్రాసియుండక పోవును. పునరుత్థానమును గురించి అతనికి తెలియకుంటే ప్రపంచములో అంతకు మించిన పిచ్చితనము మరొకటి ఉండదని నా ఉద్దేశము. ఆయన భాగమైయున్న సంఘ ఆచారంలో అది ప్రధాన భాగము. ఆయన వ్రాస్తున్న సువార్తలో దేవుని కుమారునికి ఘనతగా ఆయన పునరుత్థానమును చూపిస్తున్నాడు. ఆయన పునరుత్థానమును తప్పక వ్రాయాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అతనికి ఎదురుగా కాలీగా ఉన్న సమాధి కనిపిస్తుంది మరియు ఆయన...

**డా. దానియేలు బి వల్లాస్:** మరియు ఆయనకు తన సువార్తలోనే యేసు మూడు సమయములలో తన పునరుత్థానమును గురించి చెప్పిన ప్రవచనములు కనిపిస్తున్నవి. కనుక తప్పకుండా ఆయన యేసును గురించి మీరేమి చేయనున్నారు? అని చదువరులను ఆహ్వానించునట్లుగా ఆయన పూర్తిగా ముగింపులేనటువంటి ముగింపును ఇస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు, మార్కు కంటే పౌలు ముందు వ్రాసాడు అనుకుంటే అప్పుడు 1కొరింథీ 15 అధ్యాయము అప్పటికే అందుబాటులో ఉండి యుంటుంది అప్పుడు పునరుత్థాన దర్శనమును గురించి అతనికి ముందే తెలుసు.

**డా. డారెల్ బోక్:** అది గమనించవలసిన విషయము. పునరుత్థానం లేకుండా దేవుని కుమారుడు సజీవుడు మరియు ఆయన ఇంకనూ ప్రజలను ప్రభావితము చేస్తున్నాడని దేవుని కుమారుని గురించి వ్రాయడము అసాధ్యము.

**డా. దానియేలు బి వల్లాస్:** మార్కు 16:1-8 వరకు ఏదో సామాన్యమైన విధముగా మానవులకు యేసు పునరుత్థాన దర్శనములు జరగలేదు ఆయన పునరుత్థానము జరిగిన అనుభవము కలదు. అది వీటిలోని వ్యత్యాసము. కనుక మార్కు 16 అధ్యాయము 8 వచనంతో ఆగిపోతే పునరుత్థానము లేదు అనుట సత్యము కాదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. ప్రజలందరూ ఆశ్చర్యపోయే మరొక విషయము ఏమిటంటే వ్యభిచారంలో పెట్టబడిన స్త్రీని యేసు యెదుటికి తీసుకునువచ్చు సన్నివేశము, సరేనా, ఇది కూడా మూల వాక్యములో లేదు అంటున్నాడతడు. దానికి మీ జవాబేమిటి?

**డా. దానియేలు బి వల్లాస్:** యోహాను వ్రాసిన సువార్తలోని భాగము కాదనే విషయములో అతనితో ఏకీభవిస్తాను. ఇది యోహాను 7: 53- 8:11 లో ఉన్నది. ఇక్కడ నేను ప్రజలను ఒక ప్రశ్న అడగదలిచాను. ఇది బైబిలులో లేదు కాని నాకు ఇష్టమైన వాక్య భాగము. నేను ఇప్పటి వరకు వెళ్లిన అన్ని స్థలములలో ప్రజలను మీరు మార్కు 16:9-20 మరియు యోహాను 7:53 - 8:11 మధ్య గల వాక్య బాగములలో దేనిని బైబిలులో ఉంచమంటారు అని ప్రశ్నిస్తే అందరి యొద్దనుండి వచ్చిన సమాధానము మార్కు 16 తొలగించి యోహాను లోని విషయమును ఉంచమన్నారు. కనుక ఈ వాఖ్యభాగమును పురాతన లేఖకులు కూడా ఉంచడానికి ఇష్టపడ్డారు. ఇది పొడవైన వాక్యభాగమే అయిననూ యోహాను 16 కంటే తక్కువ సాక్ష్యమే కలిగియున్నది. కనుక ఎహెర్మన్ చెబుతున్నట్లుగా పాఠ్య విమర్శకుల నియమమును అనుసరించి దీనిని మనము తొలగించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, మరొక్కటే. త్రిత్వమును గొప్పగా వివరించుచున్న 1 యోహాను 5:7 ఉంచుటలో సమస్యేమీ లేదు. ఆ వచనమేమిటో చెప్పి తరువాత అది ఉంచాలా లేక తీసివేయాలా చెప్పండి?

**డా. దానియేలు బి వల్లాస్:** కింగ్ జేమ్స్ బైబిలులో 1 యోహాను 5:7 లో "పరలోకమందు సాక్ష్య మిచ్చువారు ముగ్గురు కలరు, తండ్రి, వాక్యము మరియు పరిశుద్ధాత్మ, మరియు ఈ ముగ్గురును ఒక్కటే" అని ఈ వచనము వ్రాయబడింది. ఈ వచనము కొన్ని లటీను వ్రాత ప్రతులలో ఉండుట వలన త్రిత్వమునకు సంబంధించిన మాటగా బైబిలులో జోడించమని సంఘము వత్తిడి చేయుటతో మొదటి గ్రీకు నూతన నిబంధన ముద్రించిన ఎరాస్మస్ 1522

లో బైబిలులో చేర్చడము జరిగింది. 1520 లో ఆక్స్ఫర్డ్ లో పనిచేస్తున్న రోయ్ అనే లేఖకుడు గ్రీకు నూతన నిబంధన అంతటిని వ్రాయగా అది ఏదో విధముగా ఎరాస్మస్ చేతికి దొరికింది. అటువంటి వ్రాత ప్రతి లభిస్తే దానిని తప్పక చేర్చెదననే వాగ్దానము ఎరాస్మస్ ఏమాత్రము చేయలేదు కానీ దానికి వ్యతిరేకముగా నాకు ఏవిధమైన వ్రాత ప్రతి లభించనందున నేను దానిని బైబిలులో చేర్చాను అన్నాడు. కనుక అతడు వ్రాత ప్రతిని కనుగుని- అతని తలుపు నొద్దకు ఎవరో తెచ్చియుంటారనుకుంటాను- ఆ గ్రీకు ప్రతులలో దీనిని వ్రాసాడు, రోయ్ కి గ్రీకు సరిగా రానందు వలన ఎరాస్మస్ దీనిని కొంచము మార్చి లాటిను భాషనుండి గ్రీకులోనికి తర్జుమాచేసి వ్రాసాడు, మీకు తెలుసా ఎరాస్మస్ దీనిని పరిష్కరించవలసి వచ్చింది.

కాని అది పురాతన వ్రాత ప్రతులలో లభించదు. ఇది 16 శతాబ్దముకు చెందిన నాలుగు వ్రాత ప్రతులలో కనిపిస్తుంది. 16 మరియు 17 శతాబ్దముల వ్రాత ప్రతులలో సువార్తలో భాగముగా మరియు 12 మరియు వాటి తరువాతి శతాబ్దముల వ్రాత ప్రతులలో చివరను వ్రాయబడింది. ఈ వాఖ్య భాగము అధికారిక మైనది కాదని నేను తప్పక చెప్పాలి, మరియు పురాతన సంఘము ఇది అధికారిక మైనదని ఆలోచన కూడా చేసియుండక పోవచ్చు. ఎహెర్మన్ ఈ వాక్య భాగము లేకుండా త్రిత్వమును నిరూపించుట సాధ్యము కాదు కనుక త్రిత్వ సిద్ధాంతము నిజమైనది కాదు అని అంటున్నాడు. అతనికి 381 లో కాన్స్టాంటినోపిల్ సమావేశము మరియు నిశియా సమావేశము మరియు ఇలా మిగిలిన సమావేశములు 451 లో కలడోనియను క్రీడువారు ఈ వచనము చేర్చబడుటకు మునుపే త్రిత్వమును పూర్తిగా అంగీకరించిన విషయము ఎహెర్మన్ కు తెలుసు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఈ వచనము అప్పటికే వ్రాయబడి యుంటే అన్నిటికంటే మొదట దీనినే వ్రాసియుండేవారు.

**డా. దానియేలు బి వల్లాస్:** ఓహ్, తప్పక పెట్టియుంటారంటారా. అవును. కనుక వారెప్పుడు ఈ వచనము లేకున్ననూ త్రిత్వమును నిర్వచించారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అంటే 1500 సంవత్సరము వరకు ఉన్న ప్రతులన్నిటినీ మీరు ఒక చోట పేర్చి అన్నిటినీ పరిశీలిస్తే ఒక్క వ్రాత ప్రతిలోనూ ఈ వచనము వ్రాయబడి యుండదు.

**డా. దానియేలు బి వల్లాస్:** ఒక్క గ్రీకు వ్రాత ప్రతులలోనూ లేదు. సరే. చివరి కాలమునకు చెందిన కొన్ని లాటిను వల్గేటు వ్రాత ప్రతులలో వ్రాయబడింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. ఇది అద్భుతమైనదని నా ఉద్దేశము. ఇక వాక్యము యొక్క విశ్వసనీయత విషయమేమిటి, బార్ట్ ఎహెర్మన్ యొక్క గురువైన బ్రూస్ మెట్జర్ వాక్యము యొక్క విశ్వసనీయతపై జీవిత కాలమంతా అధ్యాయము చేసిన తరువాత యేమని చెప్పాడు.

**డా. దానియేలు బి వల్లాస్:** బైబిలు పండితులలో అనేకులు మెట్జర్ గొప్ప పండితుడని చెబుతారు కాని ఆయన మిగిలిన వారందరికీ పూర్తి భిన్న మైనవాడని నా అనుమానము. ఆయన ఇది ఎలా చేసాడో నాకు తెలియదు పైనుండి పారాచుటుతో క్రిందికి దూకాడో ఎలా చేసాడో తెలియదు. కాని ఆయన కేవలము ఒక్కడే తానకు తానుగా పోరాటములో ఉన్నవాడు. అయితే మెట్జర్ తన జీవిత అంతములో తన జీవిత చరమాంకములో నేను వాక్యమును ఎంత ఎక్కువగా చదివితే అంత ఎక్కువగా వాక్యంలో యేసు గురించి చెప్పబడినది నిజమని నమ్మే స్థితికి వచ్చానని అంటున్నాడు. మరియు అతడు అధ్యయనమును ప్రారంభించినప్పటి కంటే చివరికి ఈ వ్రాత పతులకు చారిత్రక విశ్వసనీయత ఉన్నదని నిశ్చయత కలిగి యున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** విద్యార్థులు బార్ట్ ఎహెర్మన్ పుస్తకమును ఏమి చెయ్యాలి?

**డా. దానియేలు బి వల్లాస్:** వారిని పుస్తకము చదువుటకు ప్రోత్సహిస్తాను. ఆయన సరైన ప్రశ్నలనే అడుగుతున్నాడు. అయితే అతని పుస్తకమును మాత్రమే చదువుటకు వారిని ప్రోత్సహించను. వారు "డీత్రోనింగ్ జీసస్" మరియు "పుట్టింగ్ జీసస్ ఇన్ హిజ్ ప్లేస్" అనే పుస్తకాలను కూడా తప్పక చదవాలని అంటాను వీటిలో క్రీస్తు దైవత్వము ఎంత దృఢముగా వ్రాయబడినదో చూపబడుతున్నది. దీనిని కొమోస్జెవిస్కీ మరియు బౌమన్ వ్రాసారు. వారు స్ట్రొబెల్ పుస్తకము "ద కేస్ ఫర్ ద రియల్ జీసస్" కూడా చదవాలి. వారీ ప్రశ్నలు అడగాలి, కాని డారెల్ అంటునట్లుగా దృఢమైన మౌలిక వాదమును లేక వర్గములను బలపర్చుట విధానములో దీనిని ప్రారంభించకూడదు. "బైబిలును గురించి నేను అనుకునే వాటికంటే క్రీస్తు వ్యక్తిత్వము అతి ప్రాముఖ్యమైనదనే విషయముతో పోరాడి మరియు అర్ధము చేసుకుంటానని" ప్రతి ఒక్కరు అనుకోవాలి. వారిది అర్ధము చేసుకుంటే అప్పుడు ఆయనను గౌరవించే స్థితికి చేరుకుంటారు. బైబిలును గురించిన ఆయన వైకిరిని కలిగియుండుటతో వారు లేఖనములను గురించిన మంచి వైఖరి కలిగియుండగలరు అని అనుకోను చున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** దానిని మాకు వివరించండి డారెల్. చరిత్రలోని మిగిలిన వారందరినీ చూస్తున్నట్లే చారిత్రక యేసును కూడా మీరు చూస్తారనేది నిజము. అబ్రాహాము లింకన్ గురించిన సమాచారం మనదగ్గర ఉన్నదా? ఒకప్పుడు ఆయన అమెరికా దేశమునకు అధ్యక్షుడా? ఆయన ఫోర్డ్ థియేటరులో చనిపోయాడో లేక పెయోరియాలో తొక్కపైన అడుగేసి జారిపడి చనిపోయాడో మీకు తెలుసా? ఇవన్నీ చరిత్రలో వ్రాయబడి యున్నవని, వాటిని వ్రాయుటకు ఆత్మ ప్రేరేపణ అవసరము లేదన్న విషయము మనందరికీ తెలుసు.

**డా. డారెల్ బోక్:** అవును. నేను పెయోరియాలో చనిపోయాడనుకుంటాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అదెందుకో కారణము లేక పోలేదు. చరిత్రలో వెనక్కి వెళితే జూలియస్ కైసరు అనేవ్యక్తి ఉన్నాడు అదే సమయములో యేసు క్రీస్తు కూడా ఉన్నారు. మీదగ్గరే సమాచారమంతా ఉంది. కనుక ఒక విద్యార్థి

అధ్యయనాన్ని, తరువాతి కాలములో వచ్చిన అద్భుతము  మరియు ప్రేరణ అనే ఆలోచనతో ప్రారంభిస్తాడా లేక మీరైతే దేనితో ప్రారంభిస్తారు?

**డా. డారెల్ బోక్:** మంచిది, నేను యేసువైపు చూస్తూ ప్రారంభిస్తాను. అంతే కాకుండా ఈ ప్రజలు యేసుతో నివసించినవారు, ఆయన ఎవరో తెలుసుకున్నవారు, ఆయన బోధించినవి విన్నవారు కనుక నూతన నిబంధనలో యేసు కథ చిన్న సత్యమును కలిగియున్నదనే ఆలోచనతో ప్రారంభిస్తాను. వారికి కథలోని సారంశాము సత్యమని అర్ధమైతే అప్పుడు వారికి యేసు బోధలు మాత్రమే ముఖ్యము కాదు దేవుని ప్రణాళికలో యేసు వ్యక్తిత్వము కూడా ముఖ్యమనే విషమును అర్ధము చేసుకుంటారు. మరియు ఆ సందర్భములో వారు ఆయనను మరియు అయన ఉపదేశమును హత్తుకుని మానవ స్థితిని గురించి అది చెబుతున్నదేమిటో జాగ్రత్తగా గ్రహించుకుంటారు. మానవుని స్థితి మరియు సృష్టి పరిస్థితి నిజముగా యేసు పనిలోని ముఖ్య ఉద్దేశము. దానిని సరిగా తెలుసుకుంటే అప్పుడు మనము స్వశక్తితో చేయలేనటువంటి దానిని పొందుకోవలసన అవసరత ఉన్నదని చెప్పే మతమును కనిపెట్టామా అని అడుగుతారు? సాంప్రదాయికంగా ఇది నిజాము కాదు. సార్వత్రికంగా నిజము. ఈ ఉద్దేశములోనే మనము దేవునితో పోగొట్టుకున్న సహవాసమును తిరిగి సరిచెయుటకు ఆయన నిర్ణయించుకొని మనలనాహ్వానిస్తున్నాడు. ఇది అద్భుతమైన ఆహ్వానము. నీవు యేసు నొద్దకు వచ్చి దానిని హత్తుకుని మరియు ఆయన బైబిలును ఎంత గౌరవంగా చూస్తున్నాడో గమనిస్తే మీరు బైబిలును గురించిన మీ  ఆలోచనను మార్చివేస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు మీరు చెప్పిన వాటన్నిటి ఆధారముగా చరిత్రికముగా ఇది సత్యము.

**డా. డారెల్ బోక్:** కచ్చితంగా. ఇప్పుడు నేను చెప్పగలను, ఇప్పుడిది నిర్ధారనను గురించిన విషయము కాకున్ననూ, నేను ఒక గొప్ప విషయమును చెప్పగలను చారిత్రికంగా మాట్లాడితే, యేసు క్రీస్తును గురించి మరియు క్రైస్తవ విశ్వాసమును గురించి క్రైస్తవ విశ్వాసులు చెబుతున్నవన్నీ చారిత్రికంగా నిరూపించబడినవి మరియు స్థిరపర్చబడినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. వచ్చేవారం మనము చర్చను ముగించువారిని గురించి తెలుసుకోనున్నాము. మంచిది, మనకీ పదము, ఈ పదములు, వ్రాయబడిన పుస్తకములలో నుండి, రూపొందించబడిన ప్రత్యేక టీవీ కార్యక్రమముల ద్వారా, మరియు యేసును గురించిన ప్రత్యేక ప్రశ్నల వలన మన సంస్కృతికి పరిచయము చేయబడినవి. ఈ ప్రశ్నలు అందరికీ తెలుసని అనుకుంటాను. కనుక మీరు యేసు గురించి మాట్లాడితే ఈ చర్చను ముగించువారు ముందుకు వస్తారు. బైబిలులో చేర్చబడకుండా మిగిలిపోయిన సువార్తల సంగతేమిటి? జయించిన వారిచే చరిత్ర వ్రాయబడుతుందని మీకు తెలియదా?  యేసు మగ్దలేనే మరియను వివాహము చేసుకుని ఫ్రాన్సుకు

వెళ్ళిపోయిన కుమారుని కనలేదా? ఇలాంటి ప్రశ్నలున్నవని నా ఉద్దేశము. ఈ ప్రశ్నలకు వచ్చే వారం జవాబులు చెప్పనున్నాము. మీరు ఆ కార్యక్రమాన్ని చూస్తారనుకుంటాను. మీరు తప్పక చూస్తారనుకుంటాను.

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  FREE John Ankerberg Show App download చెసుకోండి

"Pray to accept Jesus Christ" @ JAshow.orgను

Download చెసుకోండి

కాపీరైట్ 2015 ATRI.